క్లుప్తంగా

దివ్యాంగులకు ఫిజియోథెరపి



ధర్పల్లి: పిల్లలకు ప్రతిరోజు ఇంటి వద్ద వ్యాయామాలు చేపిస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధర్పల్లి భవిత కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉపాధ్యాయులు సురేష్ ఉన్నారు.

గోకుల్ గోసేవ సమితి ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బ్రహ్మపురి కాలనీలో పెద్దరాంమందిరంలో గోకుల్ గోసేవ సమితిని సోమవారం ప్రారంభించారు. అధ్యక్షుడు రాంమోహన్ మాట్లాడుతూ.. గోసేవా సమితి పూర్తిగా గోసేవా కార్యక్రమాలు మాత్రమే చేపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అల్లాడి రాజ్‌కుమార్, కోశాధికారి ఆరేపల్లి శేఖర్, సభ్యులు సతీష్, శ్రీధర్, సంతోష్, తదితరులున్నారు.

ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు సన్మానం



సుభాష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ లింబాద్రిని టీఎస్‌జీవో నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఎంప్లాయీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర సంఘం ప్రధానకార్యదర్శి మారం జగదీశ్వర్, ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి..



నిజామాబాద్‌నాగారం: గురుపూర్ణిమ సందర్భంగా సోమవారం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, తెలుగు వెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ను శాలువ, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఆర్గనైజర్ గట్ల ప్రకాష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా, తెలుగువెలుగు సమాఖ్య కార్యదర్శిగా చంద్రశేఖర్ సమాజానికి, రచయితలకు, కళాకారులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలు అసమానమని కొనియాడారు. రఘు, రమేష్, శ్రీనాథ్, విక్రమ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య



ధర్పల్లి: సర్కారు బడుల్లో కార్పొరేట్‌కు దీటుగా విద్యార్థులకు విద్యను ప్రభుత్వం అందిస్తోందని జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డిజిటల్ క్లాసులను ఆయన ప్రారంభించారు. మన ఊరు– మన బడితో ప్రభుత్వ పాఠశాల రూప రేఖలు మారిపోయానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

విద్యార్థులకు అభినందనలు



మోపాల్: మండలంలోని బాడ్సి హైస్కూల్ విద్యార్థి దీపిక, శ్రావణిలను ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ఇటీవల మోపాల్ పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన పోటీలలో వీరు ప్రతిభ కనబరిచారు. ప్రశంసా పత్రంతో పాటు రూ.5వేల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. హెచ్ఎం ధర్మేందర్, గైడ్ టీచర్ రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



డిచ్‌పల్లి శ్రీబ్రహ్మ విద్యాశ్రమంలో యజ్ఞం..



బీఎస్‌టీ, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగ గురువులను సన్మానిస్తున్న సభ్యులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని పలు ఆలయాల్లో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల అన్నదానాలు చేశారు. కొన్ని చోట్ల విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగించారు. నగరంలోని ముబారక్‌నగర్ సాయిబాబా ఆలయాన్ని జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ తదితరులు దర్శించుకున్నారు. వినాయక్‌నగర్‌లో బీఎస్‌టీ, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగా గురువులను సన్మానించారు.



గీతాభవనంలో యజ్ఞం చేస్తున్న భక్తులు



జక్రాన్‌పల్లి: శబరి మాత ఆశ్రమంలో గురువు ఆశీర్వాదం తీసుకుంటున్న భక్తులు



ముబారక్‌నగర్ సాయిబాబా ఆలయంలో ప్రజాప్రతినిధులు విఠల్‌రావు, బాజిరెడ్డి జగన్

యూనివర్సిటీల అభివృద్ధికి చొరవ చూపాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ రిక్క లింబాద్రికి పీడీఎస్‌యూ నాయకులు విన్నవించారు. సోమవారం పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, తదితరులు హైదరాబాద్‌లో ప్రొఫెసర్ లింబాద్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023–24 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ యూనివర్సిటీల్లో పీజీ సీట్లు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, వర్సిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిబంధనలు పాటించకుండా విచ్చలవిడి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నేతలు

మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలని నిజామాబాద్ అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం రాత్రి రోటరీ జేమ్స్ 7వ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రోటరీ జేమ్స్ సేవలు అభినందీయమన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షుడు భూలోకం విజయ్‌కాంత్ రావు, కార్యదర్శి బంగారి వీరబ్రహ్మం, కోశాధికారి అనంత్ కులకర్ణిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీ 3150 జిల్లా మాజీ గవర్నర్ హన్మంత్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్‌రావు, మాజీ అసిస్టెంట్ గవర్నర్ హరీష్ వరణ్‌రెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షుడు సూర్యప్రకాష్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గంతో అదనపు కలెక్టర్

నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకోవాలి

– బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ప్రతి భారతీయుడు ప్రధాని నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల సుపరిపాలన దినోత్సవం సందర్భంగా సోమవారం నగరంలోని పుర ప్రముఖులను కలిసి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అన్నివర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమల్జేస్తుందని తెలిపారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయుష్మాన్ భారత్ పథకం, జన్‌ధన్ యోజన, ముద్ర రుణాలతో మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండటం, ఉచిత రేషన్ బియ్యం వంటి పథకాలు ప్రవేశ పెట్టారని గుర్తుచేశారు. అవినీతి రహిత పాలనను అందిస్తూ కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అందులో భాగంగా పథకాలతో ముద్రించిన పుస్తకాలను వైద్యులు, న్యాయవాదులు, సీఏలు, ఇంజనీర్లకు అందజేశారు. నాయకులు బూర్గుల వినోద్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.



పుస్తకాన్ని అందజేస్తున్న బీజేపీ నేత ధన్‌పాల్

సంక్షిప్తం

పిట్ల కృష్ణ మహరాజ్‌కు తులాభారం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్‌కు గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు తులాభారం వేశారు. గురుపూజ మహోత్సవం సందర్భంగా ఆలయంలో మహరాజ్‌కు బెల్లం, చక్కెర, పండ్లు, నాణేలు, గోధుమలు, తదితర వస్తువులతో తులాభారం వేశారు. ఈ సందర్భంగా స్వామిజీ కొంతమంది శిష్యులకు దీక్ష ఇచ్చారు. అనంతరం భక్తులకు స్వామీజీ ప్రవచనాలు వినిపించారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: పీవైఎల్ 8వ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా ఇల్లందులో ఈ నెల 4, 5న జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పీవైఎల్ మండలాధ్యక్షుడు సాయిలు, సంజీవ్, న్యూడెమోక్రసీ నాయకుడు కారల్‌మార్క్స్ పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌అర్బన్: ఏబీవీపీ ఇందూర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈవో కుర్చీకి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఏబీవీపీ ఇందూరు జిల్లా కన్వీనర్ దామ సునీల్ మాట్లాడుతూ.. నారాయణ పాఠశాల ఇష్టారాజ్యంగా అనుమతి లేకుండా పాఠశాలలు నడిపిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నరు. నారాయణ పాఠశాలపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయి, వర్ని టౌన్ సెక్రెటరీ ప్రవీణ్, తదితరులున్నారు.

గౌడ సంఘంలో ఇద్దరికి చోటు


నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మధుసూదన్, జిల్లా జాయింట్ సెక్రటరీగా రాంచందర్‌గౌడ్‌లను జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ నియమించి నియామక పత్రం అందజేశారు.

పారిక్ యువ మంచ్ సెక్రటరీగా రోషన్‌లాల్ బోరా



సుభాష్‌నగర్: నగరంలోని మార్వాడి సంఘంలో జరిగిన ఎన్నికల్లో పారిక్ యువ మంచ్ మంత్రిగా రోషన్ లాల్ బోరా సోమవారం ఎన్నికయ్యారు. పారిక్ సమాజ్ అధ్యక్షుడిగా దామోదర్ జోషి, సెక్రటరీగా శ్యాంసుందర్ తివారీ, యువ మంచ్ అధ్యక్షుడిగా రవీందర్ తివారీ, సెక్రటరీగా రోషన్‌లాల్ బోరాలను ఎన్నుకున్నారు. అలాగే గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్వాడి మంచ్ ప్రతినిధులు పవన్ వ్యాస్, రాజేష్ పురోహిత్, సురేష్ పురోహిత్, మహేందర్ తివారీ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘురాం అన్నారు. సోమవారం నగరంలో ప్రభుత్వ తీరుకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై నేటికి 21 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులలో రూపంలో యాజమానులు పీడిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

సమాచారం..

5 నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక పోటీలు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 5 నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. నాలుగు, ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు వయస్సు, విద్యార్హత సర్టిఫికెట్, పుట్టిన తేది సర్టిఫికెట్, లేటెస్ట్ పాస్‌పోర్టు సైజు ఫోటోలు 10, ప్రోగ్రెస్ రిపోర్టు, ఆధార్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్లు తీసుకురావాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డిచ్‌పల్లి: బర్ధిపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కేశాపూర్, ఆరేపల్లి అగ్రికల్చర్ ఫీడర్‌తో పాటు ధర్మారం(బి) గ్రామంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏడీఏ శ్రీనివాస్, ఏఈ రాజేందర్‌లు సోమవారం తెలిపారు. బర్ధిపూర్ సబ్‌స్టేషన్ సమీపంలో దేశ్‌పాండే ఫౌండేషన్‌కు సంబంధించి విద్యుత్ పరికరాల బిగింపు పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నగరంలో గ్రామ దేవతలకు బండారు

నిజామాబాద్ సిటీ: ఊర పండగకు సంబంధించి నేడు(మంగళవారం) గ్రామ దేవతలకు బండారు పోస్తున్నట్లు సర్వసమాజ్ కార్యదర్శి బంటు రాజేశ్వర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఊరపండుగకు 5 రోజుల ముందుగా నగరంలోని ఖిల్లా ప్రాంతం, గాజుల్‌పేట్ వివేకానంద చౌరస్తా, పాత పిక్చర్ ప్యాలెస్, పోచమ్మగల్లీ చౌరస్తా, ఎల్లమ్మగుట్ట చౌరస్తాలలో అమ్మవార్లకు బండారు పోయటం జరుగుతుందన్నారు.

పెన్షనర్ల ధర్నా

నిజామాబాద్‌నాగారం : ఈనెల 4న నిజామాబాద్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మలా హృదయ్ కాన్వెంట్ వద్ద ఆర్డీవో కార్యాలయం ఎదుట పెన్షనర్ల ధర్నా కార్యక్రమం ఉందని అసోసియేషన్ అధ్యక్షుడు అందె సాయిలు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ధర్నా ఉంటుందని, నిజామాబాద్ డివిజన్‌లోని రిటైర్డ్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

ఈ నెల 7న ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తాం



నిజామాబాద్‌అర్బన్: ఈ నెల7న ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య తెలిపారు. సోమవారం నగరంలో మండల విద్యాశాఖ అధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు చెల్లించాల్సిన తొమ్మిది నెలల బకాయి బిల్లులను చెల్లిస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టినా సమస్య పరిష్కరించడం లేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నెల 10 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతున్నామని అన్నారు. నాయకులు సాయమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి సవాల్



డిచ్‌పల్లి: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చినప్పుడు అప్పటి పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ముఖ్య అనుచరులు డబ్బులు తీసుకున్నారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన ఆరోపణలు అసత్యాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. సోమవారం డిచ్‌పల్లి కేఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆయన మాట్లాడారు. డీఎస్ అనుచరులు పోడు పట్టాల పంపిణీలో డబ్బులు తీసుకున్నట్లు బాజిరెడ్డి నిరూపిస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. వైఎస్సార్ హయాంలో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేశారని, మండలానికి రూ.కోటి అభివృద్ధి నిధులు మంజూరు చేసి పార్టీ కార్యకర్తలను ఆదుకున్నారని గుర్తు చేశారు. గిరిజనులు ఎవరూ అధైర్యపడవద్దని, అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ పోడు పట్టాలు ఇస్తామన్నారు. డిచ్‌పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

రూ. 100 కోట్ల కుంభకోణం అవాస్తవం



మాట్లాడుతున్న మూడవ డిపో అధ్యక్షుడు స్వామిగౌడ్, ఇతర నాయకులు

- అసత్య ఆరోపణలు చేసిన ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నాం
- మూడవ డిపో అధ్యక్షులు స్వామి గౌడ్

నిజామాబాద్‌నాగారం: కల్లు డిపోలో రూ.100 కోట్ల కుంభకోణం అనేది అవాస్తవమని మూడవ టౌన్ డిపో అధ్యక్షులు స్వామి గౌడ్ అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో మూడవ డిపో గీత కార్మికుల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడారు. నగరంలో మూడవ డిపోలో 69 మంది గీత కార్మికులు ఉన్నారని, ఎలాంటి అక్రమాలు జరగడం లేదని, గీత కార్మికులకు లెక్కలన్నీ తెలుసని, సంబంధం లేని వారు తెలియకుండా మాట్లాడడం సరికాదన్నారు. 13 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న మాకు కేసీఆర్, కవిత పుణ్యమా అని లబ్ధి చేకూరుతుందన్నారు. కావాలనే తిరుమలేష్ గౌడ్, అడ్వకేట్ గంగాధర్ గౌడ్‌లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అసత్య ఆరోపణలు చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేయనున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి సుమన్ గౌడ్, రాజా గౌడ్, 69 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

దివ్యాంగ బంధు కింద రూ.15 లక్షలివ్వాలి

డిచ్‌పల్లి: అర్హులైన దివ్యాంగులందరికీ రూ.15 లక్షల చొప్పున దివ్యాంగ బంధు అందించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. సోమవారం ఖిల్లా డిచ్‌పల్లిలో నిర్వహించిన మండల దివ్యాంగుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు మాదిరిగానే దివ్యాంగ బంధు ఇవ్వాలని, నెలకు రూ.6 వేల పింఛను, డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరు, అంత్యోదయ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న వరంగల్‌లో జరగబోయే అఖిలపక్ష సమావేశం మహాధర్నాకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బీరప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీహెచ్‌పీఎస్ నేత సుజాత

పోడు పట్టాల పంపిణీలో అక్రమాలు

- మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత భూపతి రెడ్డి

సిరికొండ: పోడు భూముల పట్టాల పంపిణీలో అక్రమాలు జరిగాయని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి ఆరోపించారు. కొండాపూర్, తూంపల్లి, గడ్డమీదితండా, గోప్యతండా పరిధిలో పోడు భూములను ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టాల పంపిణీలో అర్హులకు మొండి చేయి చూపారని, బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారికే పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలను అందజేస్తామని తెలిపారు. గోప్యతండాకు చెందిన పలువురు భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తూంపల్లి సొసైటీ చైర్మన్ రాములునాయక్‌ను పరామర్శించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రవి, నరేష్, బాలరాజ్‌నాయక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూపతిరెడ్డి

మోటారు బిగింపు

సాక్షి ఎఫెక్ట్..

ఖలీల్‌వాడి: నగరంలోని 11వ డివిజన్ ప్రాంతంలోని న్యూబిడ్డి, సాగర్‌హిల్స్, ఆటోనగర్‌లో మూడు నెలలుగా మంచినీళ్లు రావడం లేదని వార్తా కథనం సాక్షిలో ప్రచురితమవడంతో సోమవారం మున్సిపల్ సిబ్బంది స్పందించారు. దీంతో కాలనీలో బోరు మోటర్‌తో పాటు స్విచ్‌బోర్డును మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేశారు. దీంతో ఈ కాలనీవాసులకు మంచినీటి సమస్య తీరింది.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,400	వెండి (కిలో)	73,700
22 క్యారెట్స్	55,823		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	240
		లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	80	110	గాజరుగడ్డ	35	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	80	120
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	18	30
బీర్నిసుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	50	70	బీట్‌రూట్	50	70
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	35	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	70
పుదీనా	60	80	చిక్కుడుకాయ	80	100
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సామజవరగమన-10.50 ఎస్‌పీవై(తెలుగు)-1.30,7.30,10.30 ఈ నగరానికి ఏమైంది-4.30
స్క్రీన్-2	ఈ నగరానికి ఏమైంది -10.30,7.30 సామజవరగమన-1.20, 1030 తొలిప్రేమ(తెలుగు)-4.30
స్క్రీన్-3	తొలిప్రేమ(తెలుగు)-10.40 ఈ నగరానికి ఏమైంది-1.35 సామజవరగమన(తెలుగు)-4.30,7.30 సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు)3డీ- 12.00 6.40 ఎస్‌పీవై(తెలుగు) - 3.45,10.25
స్క్రీన్-2	సత్యప్రేమ్‌కీ కథ(హిందీ)- 12.00,3.10,6.20,9.30
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10,7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(ఇంగ్లిష్)- 12.40, 4.00,10.00 లవ్ యు రామ్(తెలుగు)-7.20
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 ,2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 , 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)